RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :11 సంచిక : 349 | గురువారం 2 ఏప్రిల్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



2 లో..

## అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్ సభ ఆమోదం...

ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే కీలక బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ బుధవారం 'ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం సవరణ బిల్లు-2026'ను సభలో ప్రవేశపెట్టారు.



2 లో..

## అమరావతి చట్టబద్ధత బిల్లుకు తెలంగాణ బీజేపీ మద్దతు: కిషన్ రెడ్డి

అమరావతి చట్టబద్ధత బిల్లుకు తెలంగాణ బీజేపీ మద్దతు తెలుపుతోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అమరావతి చట్టబద్ధతపై లోక్ సభలో చర్చ జరిగింది. లోక్ సభలో కేంద్ర హోంశాఖ బిల్లును ప్రవేశపెట్టింది.



2 లో..

## కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు..

### నిర్దోషిగా తేల్చడాన్ని సవాలు చేసిన ఈడీ

ఢిల్లీ ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టులో మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. ఈడీ జారీ చేసిన సమన్లకు ఆయన హాజరుకాకపోవడంతో దాఖలైన కేసుల్లో ట్రయల్ కోర్టు ఆయనను నిర్దోషిగా ప్రకటించడాన్ని సవాలు చేస్తూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) హైకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై ఇవాళ విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం కేజ్రీవాల్‌కు నోటీసులు జారీ చేసింది.

### ప్రధాని మోదీ, కేరళ సీఎం విజయన్‌కు

# తేడా ఏమీ లేదు

**ఎన్నికల తర్వాత ఇక్కడ పాలించేది కాంగ్రెస్ పార్టీయే**

**బీజేపీ ఓటు బ్యాంకు విజయన్‌కు బదిలీ అయ్యేలా మోదీ ప్రయత్నిస్తున్నారు: కేరళలో ప్రచారంలో రేవంత్ రెడ్డి**

కేరళలో బీజేపీ ఓటు బ్యాంకు సీఎం పినరయి విజయన్‌కు బదిలీ అయ్యేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన కేరళ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. తిరువనంతపురంలోని ఎస్ఎం లాక్ జంక్షన్ నుంచి ముట్టతార వరకు రోడ్ షోలో పాల్గొని ప్రసంగించారు.

వార్త 2లో



### నాటో నుంచి

## తప్పుకునే అంశాన్ని పరిశీలిస్తున్నాం

నాటో నుంచి తప్పుకునే అంశాన్ని తమ దేశం పరిశీలి స్తున్నట్లు అమె రికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ) సంచలన ప్రకటన చేశారు. ఇరాన్‌పై యుద్ధంలో నాటో దేశాలు తమకు సహకరి ంచడం లేదని ట్రంప్ ఆరోపించారు. ఈ మేరకు నాటో నుంచి అమెరికా వైదొలిగే ఆలోచనలో ఉన్నట్లు బ్రిటన్‌కు చెందిన ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఇరాన్‌పై అమెరికా- ఇజ్రాయెల్ చేపట్టిన సైనిక చర్యకు మిత్రదేశాలు మద్దతు ఇవ్వడం లేదని.. వాళ్లు విఫలమైనందు వల్లే ఆ అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు.నాటో కూటమిని కాగితపు పులిగా అభివర్ణించారు ట్రంప్. నాటో విశ్వసనీయతపై తనకు ఎప్పటి నుంచో చాలా సందేహాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు.

వార్త 2లో



## ఎన్డీయే వస్తే తమిళనాడును దక్షిణ ప్రదేశ్‌గా మార్చేస్తారు: స్టాలిన్



2 లో..

## ఢిల్లీ మేయర్ కార్యాలయానికి బాంబు బెదిరింపులు..

**న్యూఢిల్లీ:**

ఢిల్లీ మేయర్ రాజా ఇక్బాల్ సింగ్ కార్యాలయానికి బుధవారం బాంబు బెదిరింపు వచ్చిందని అధికారులు తెలిపారు. దీంతో భద్రతా సంస్థలు వెంటనే చర్యలు చేపట్టాయి. ప్రాథమిక నివేదికల ప్రకారం.. మేయర్ కార్యాలయాన్ని పేల్చేస్తామని ఇమెయిల్ ద్వారా బెదిరింపులు వచ్చాయి. ఈ ఇమెయిల్ పంపిన వ్యక్తి.. 'ఖలిస్తాన్ నేషనల్ ఆర్మీ' అని పిలుచుకునే ఓ గ్రూపునకు చెందినవాడిగా పేర్కొన్నాడు. బెదిరింపులు వచ్చిన వెంటనే పోలీసులు, భద్రతా బృందాలను అప్రమత్తం చేశారు. మేయర్ కార్యాలయం చుట్టూ భద్రతను కట్టుదిట్టం చేశారు. కార్యాలయం పరిసర ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు. ఈ ఇమెయిల్ ఎక్కడి నుండి వచ్చిందో తెలుసుకునేందుకు సైబర్ స్పెషలిస్టులు ప్రయత్నిస్తున్నారని పోలీసు అధికారులు తెలిపారు.






2 లో..

## దేశమంతటా యూపీఐ సేవలు డౌన్.. యూజర్ల అసహనం!

దేశవ్యాప్తంగా నేడు డిజిటల్ చెల్లింపు సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. యూపీఐ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా లావాదేవీలు చేసేందుకు ప్రయత్నించిన అనేకమంది వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) సేవల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపించింది.ఔటేజ్ ట్రాకింగ్ ప్లాట్‌ఫామ్ డౌన్‌డిటెక్టర్ ప్రకారం, ఒక్కసారిగా ఫిర్యాదులు వెల్లువెత్తాయి.

# ప్రధాని మోదీ, కేరళ సీఎం విజయన్‌కు తేడా ఏమీ లేదు

## ఎన్నికల తర్వాత ఇక్కడ పాలించేది కాంగ్రెస్ పార్టీయే

## బీజేపీ ఓటు బ్యాంకు విజయన్‌కు బదిలీ అయ్యేలా మోదీ ప్రయత్నిస్తున్నారు: కేరళలో ప్రచారంలో రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

కేరళలో బీజేపీ ఓటు బ్యాంకు సీఎం పినరయి విజయన్‌కు బదిలీ అయ్యేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన కేరళ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. తిరువనంతపురంలోని ఎస్ఎం లాక్ జంక్షన్ నుంచి ముట్టతార వరకు రోడ్ షోలో పాల్గొని ప్రసంగించారు. ప్రధాని మోదీ, కేరళ సీఎం విజయన్‌కు తేడా ఏమీ లేదని ఆయన విమర్శించారు. కేరళ ప్రజలు చాలా తెలివైనవారని, విద్యావంతులను, మతతత్వ శక్తులను అస్సలు అనుమతించరని అన్నారు. బీజేపీ లాంటి పార్టీలు అధికారంలోకి రాకుండా కేరళ ప్రజలు లక్ష్మణ రేఖ గీశారని వ్యాఖ్యానించారు. కేరళకు భవిష్యత్తు లేకుండా చేయాలని మోదీ, పినరయి విజయన్ చూస్తున్నారని ఆరోపించారు. అందుకే బీజేపీ ఓటు బ్యాం కును ఎల్డీఎఫ్‌కు బదిలీ అయ్యేలా చూస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి సమయంలో ప్రజలు సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. కేరళలో పినరయి విజయన్ సమయం అయిపోయిందని, యూడీఎఫ్ సమయం వచ్చిందని రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన మరోసారి ముఖ్యమంత్రి కావడానికి అవకాశమే లేదని అన్నారు. ఎన్నికల తర్వాత ఇక్కడ పాలించేది కాంగ్రెస్ పార్టీయేనని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేది తమ పార్టీయేనని అన్నారు.



# అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్ సభ ఆమోదం... రాజ్యసభ ముందుకు బిల్లు

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే కీలక బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ బుధవారం 'ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం సవరణ బిల్లు–2026'ను సభలో ప్రవేశపెట్టారు. చర్చ అనంతరం, ఈ బిల్లు ఆమోదం పొందినట్లు ప్యానెల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్ ప్రకటించారు. ఈ బిల్లుపై సభలో సుమారు రెండు గంటల పాటు సుదీర్ఘ చర్చ జరిగింది. తెలుగుదేశం, బీజేపీ, జనసేన, కాంగ్రెస్ పార్టీలు బిల్లుకు మద్దతు పలకగా, వైసీపీ ఎంపీలు చర్చ మధ్యలో సభ నుంచి వాకౌట్ చేశారు. 2024 జూన్ 2 నుంచి ఈ సవరణ వర్తించేలా బిల్లులో పొందుపరిచారు. ఈ చట్ట సవరణతో రాష్ట్రానికి అమరావతి ఏకైక రాజధానిగా చట్టపరమైన భద్రత లభిస్తుంది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ, "అమరావతి రైతుల కన్నీళ్ల మీద ఈ చట్టం నిర్మాణమైంది. ఇది ఆంధ్ర ప్రజల కలల రాజధాని" అని అన్నారు. బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ, "అమరావతి ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత రాజధానిగానే ఉంటుంది" అని స్పష్టం చేశారు. లోక్‌సభ ఆమోదం పొందిన ఈ బిల్లు రేపు గురువారం (ఏప్రిల్ 2) రాజ్యసభ ముందుకు వెళ్లనుంది. పెద్దల సభలో కూడా ఆమోదం పొందితే, రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారనుంది. దీంతో గతంలో వచ్చిన మూడు రాజధానుల ప్రతిపాదనకు చట్టపరంగా తెరపడినట్లవుతుంది.

# అమరావతి చట్టబద్ధత బిల్లుకు తెలంగాణ బీజేపీ మద్దతు: కిషన్ రెడ్డి

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

అమరావతి చట్టబద్ధత బిల్లుకు తెలంగాణ బీజేపీ మద్దతు తెలుపుతోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అమరావతి చట్టబద్ధతపై లోక్ సభలో చర్చ జరిగింది. లోక్ సభలో కేంద్ర హోంశాఖ బిల్లును ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, సుదీర్ఘ పోరాటం తర్వాత తెలంగాణ ఏర్పడిందని ఆయన అన్నారు. కేంద్రంలోని కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణ సాధించామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో 1969లో కాంగ్రెస్ పార్టీ 369 మంది ఉద్యమకారులను కాల్చి చంపిందని ఆరోపించారు. జై తెలంగాణ అన్నందుకు విద్యార్థులను కాల్చి చంపిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని మండిపడ్డారు. చివరి దశ తెలంగాణ ఉద్యమంలో కూడా 1200 మంది విద్యార్థులు ఆత్మార్పణ చేసుకున్నారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో నేడు ఏడు ఎయిర్ పోర్టులు ఉన్నాయని, తెలంగాణలో కేవలం ఒకే ఒక్క విమానాశ్రయం ఉందని అన్నారు. దీనికి కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల వైఫల్యమే కారణమని ఆరోపించారు. విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు పోటీతత్వంతో అభివృద్ధి కావాల్సి ఉందని అన్నారు. విభజన జరిగి పదేళ్లు దాటినా అమరావతిని రాజధానిగా చెప్పుకునే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రాష్ట్రాలు అన్నదమ్ముల్లా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలంగాణ బీజేపీ తరఫున అమరావతి చట్టబద్ధత బిల్లుకు మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు.

# దేశమంతటా యూపీఐ సేవలు డౌన్.. యూజర్ల అసహనం!

హైదరాబాద్, (అన్వేషనేత్రం ప్రతినిధి

దేశవ్యాప్తంగా నేడు డిజిటల్ చెల్లింపు సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. యూపీఐ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా లావాదేవీలు చేసేందుకు ప్రయత్నించిన అనేకమంది వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) సేవల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపించింది. ఔటేజ్ ట్రాకింగ్ ప్లాట్‌ఫామ్ డౌన్‌డిటెక్టర్ ప్రకారం, ఒక్కసారిగా ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఒక్క ఎస్‌బీఐ ఖాతాదారుల నుంచే 500కు పైగా ఔటేజ్ రిపోర్టులు రాగా, యూకో బ్యాంకుకు సంబంధించి దాదాపు 40 ఫిర్యాదులు నమోదయ్యాయి. న్యూఢిల్లీ, ముంబై, బెంగళూరు, జైపూర్, పుణె వంటి ప్రధాన నగరాలతో పాటు కోల్‌కతా, గువాహటి, చెన్నై నుంచి కూడా వినియోగదారులు లావాదేవీలు విఫలమయ్యాయని తెలిపారు. ఈ సమస్యపై చాలామంది ఎక్స్ వేదికగా తమ అసహనాన్ని వ్యక్తం చేశారు. కొందరి లావాదేవీలు మధ్యలోనే ఆగిపోగా, మరికొందరి యూపీఐ యాప్‌లు పూర్తిగా లోడ్ అవ్వలేదు. ఈ అంతరాయంపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పందించింది. షెడ్యూల్ ప్రకారం చేపట్టిన నిర్వహణ పనుల సమయాన్ని ఏప్రిల్ 1వ తేదీ మధ్యాహ్నం 12:30 గంటల వరకు పొడిగించినట్లు తెలిపింది. "ఈ సమయంలో యూపీఐ, ఐఎంపీఎస్, యోనో, ఇంటర్నెట్ బ్యాంకింగ్, నెఫ్ట్, ఆర్‌టీజీఎస్ సేవల్లో అంతరాయం కలగవచ్చు," అని పేర్కొంది. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని, వినియోగదారులు యూపీఐ లైట్, ఈ–రూపీ (సీబీడీసీ) యాప్, ఏటీఎం సేవలను ప్రత్యామ్నాయంగా వాడుకోవాలని సూచించింది.

# కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు.. నిర్దోషిగా తేల్చడాన్ని సవాలు చేసిన ఈడీ

ఢిల్లీ ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టులో మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. ఈడీ జారీ చేసిన సమన్లకు ఆయన హాజరుకాకపోవడంతో దాఖలైన కేసుల్లో ట్రయల్ కోర్టు ఆయనను నిర్దోషిగా ప్రకటించడాన్ని సవాలు చేస్తూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) హైకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై ఇవాళ విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం కేజ్రీవాల్‌కు నోటీసులు జారీ చేసింది. జస్టిస్ స్వర్ణకాంత శర్మ నేతృత్వంలోని ఏకసభ్య ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఈడీ తరఫున న్యాయవాది జొహెబ్ హుస్సేన్ వాదనలు వినిపించారు. కేజ్రీవాల్‌కు ముందుగానే నోటీసులు ఇచ్చినా, ఆయన తరఫున ఎవరూ హాజరుకాలేదని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. కేజ్రీవాల్‌ను నిర్దోషిగా ప్రకటించడం ద్వారా ట్రయల్ కోర్టు తీవ్రమైన తప్పిదం చేసిందని వాదించారు. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కింద జారీ చేసిన సమన్లు ఆయనకు అందినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం, కేజ్రీవాల్‌కు తాజాగా నోటీసులు జారీ చేయాలని ఆదేశిస్తూ, తదుపరి విచారణను ఏప్రిల్ 29కి వాయిదా వేసింది. అలాగే, ట్రయల్ కోర్టు రికార్డులను సమర్పించాలని ఆదేశించింది. గతంలో పీఎంఎల్‌ఏ సెక్షన్ 50 కింద ఈడీ జారీ చేసిన ఐదు సమన్లను కేజ్రీవాల్ ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించారని ఆరోపిస్తూ ఈడీ రౌస్ అవెన్యూ కోర్టులో ఫిర్యాదు చేసింది. అయితే, ఈ ఫిర్యాదులను విచారించిన అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ పరాస్ దలాల్, కేజ్రీవాల్‌పై విచారణ కొనసాగించడానికి తగిన ఆధారాలు లేవని పేర్కొంటూ ఆయనను నిర్దోషిగా ప్రకటించారు. ఈ తీర్పునే ఇప్పుడు ఈడీ హైకోర్టులో సవాలు చేసింది. ఇదే సమయంలో ఢిల్లీ ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన అవినీతి కేసులో కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా సహా 23 మంది నిందితులను నిర్దోషులుగా ప్రకటించడాన్ని సవాలు చేస్తూ సీబీఐ దాఖలు చేసిన పిటిషన్ కూడా హైకోర్టులో విచారణలో ఉంది. ఈ కేసు విచారణను జస్టిస్ స్వర్ణకాంత శర్మ ధర్మాసనం నుంచి మరో బెంచ్‌కు బదిలీ చేయాలని కోరుతూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించడం గమనార్హం.

# నాటో నుంచి తప్పుకునే అంశాన్ని పరిశీలిస్తున్నాం: ట్రంప్

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

నాటో నుంచి తప్పుకునే అంశాన్ని తమ దేశం పరిశీలి స్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ) సంచలన ప్రకటన చేశారు. ఇరాన్‌పై యుద్ధంలో నాటో దేశాలు తమకు సహకరించడం లేదని ట్రంప్ ఆరోపించారు. ఈ మేరకు నాటో నుంచి అమెరికా వైదొలిగే ఆలోచనలో ఉన్నట్లు బ్రిటన్‌కు చెందిన ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఇరాన్‌పై అమెరికా– ఇజ్రాయెల్ చేపట్టిన సైనిక చర్యకు మిత్రదేశాలు మద్దతు ఇవ్వడం లేదని.. వాళ్లు విఫలమైనందు వల్లే ఆ అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. నాటో కూటమిని కాగితపు పులిగా అభివర్ణించారు ట్రంప్. నాటో విశ్వసనీయతపై తనకు ఎప్పటి నుంచో చాలా సందేహాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా బ్రిటన్ యుద్ధనౌకల దుస్థితిపై ట్రంప్ నేరుగా విమర్శలు గుప్పించారు. 'మీకు నావికాదళమే లేదు. మీరు చాలా పాతబడిపోయారు. పైగా మీ వద్ద పనిచేయని విమాన వాహక నౌకలు ఉండేవి' అని ఎద్దేవా చేశారు. యూకే ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ రక్షణ వ్యయాన్ని పెంచాలా? అని సదరు రిపోర్టర్ ప్రశ్నించగా.. తానేమీ సలహా ఇవ్వనని, ఆయనకు నచ్చింది చేసుకోవచ్చన్నారు.

### ట్రంప్ వ్యాఖ్యలపై యూకే ప్రధాని..

ట్రంప్ వ్యాఖ్యలపై బ్రిటన్ ప్రధాని స్టార్మర్‌ను సదరు పత్రిక ప్రశ్నించగా.. నాటోకు తమ దేశం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. నాటో కూటమిని ఇప్పటివరకూ ప్రపంచం చూసిన అత్యంత సమర్థవంతమైన ఏకైక సైనిక కూటమిగా ఆయన అభివర్ణించారు. కొన్ని రోజులుగా తనపై, నాటో దేశాలపై ఎంతో ఒత్తిడి ఉందన్నారు. తాను తీసుకునే ఏ నిర్ణయమైనా బ్రిటిష్ జాతీయ ప్రయోజనాల కోసమే అని స్టార్మర్ స్పష్టం చేశారు.

# ఎన్డీయే వస్తే తమిళనాడును దక్షిణ ప్రదేశ్‌గా మార్చేస్తారు: స్టాలిన్

తిరుచ్చి:

తమిళనాడు అభివృద్ధికి డీఎంకే తిరిగి అధికారంలోకి రావడం తప్పనిసరని రాష్ట్ర ముఖ్యమంత్రి, డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ (వీఖ ﾈ్ఖుశ్రీఱఅ) అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే–బీజేపీ కూటమిని చిత్తుగా ఓడించి దానిని బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఉత్తర్‌ప్రదేశ్, మణిపూర్ తరహాలో తమిళనాడులో అల్లర్లు సృష్టించేందుకు కాషాయం పార్టీ కుట్ర పన్నిందని ఆరోపించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కనిపించే ఘర్షణలు, మూకదాడులు తమిళనాడులో లేవని, కాషాయం పార్టీ కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. ఎన్డీయే అధికారంలోకి వస్తే తమిళనాడు పేరును 'దక్షిణ ప్రదేశ్'గా మార్చేందుకు కూడా వెనుకాడదని ఓటర్లను హెచ్చరించారు. తిరుచ్చి జిల్లా నుంచి బుధవారంనాడు ఎన్నికల ప్రచారాన్ని స్టాలిన్ ప్రారంభించారు. జిల్లా నుంచి సెక్యులర్ ప్రోగ్రసివ్ అలయెన్స్ తరఫున పోటీ చేస్తున్న 9 మంది అభ్యర్థులకు మద్దతుగా ఆయన ప్రచారం సాగించారు. రాజ్యసభలో పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ)ను ఆమోదించడం ద్వారా మైనారిటీలు, శ్రీలంక తమిళులను అన్నాడీఎంకే, పీఎంకే వంచించాయని స్టాలిన్ విమర్శించారు. 'అప్పట్లో సీఏఏ ప్రభావం ఏ ఒక్కరిపై పడదని పళనిస్వామి సమర్థించారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు వచ్చేసరికి మైనారిటీ ఓట్ల కోసం సీఏఏ ఒక చారిత్రక తప్పిదం అంటూ మాట్లాడారు. ఇప్పుడు ఆయనను ఒక ప్రశ్న అడుగుతున్నాను. సీఏఏకి మీరు మద్దతిస్తున్నారా? వ్యతిరేకిస్తున్నారా? మీకు ధైర్యం ఉంటే బహిరంగంగా దీనిపై సమాధానం ఇవ్వాలి' అని సవాల్ విసిరారు.

### పడయప్ప డైలాగ్..

అన్నాడీఎంకే ఎన్డీయే కూటమికి నాయకుడైతే, చిన్న పార్టీలు అన్నాడీఎంకే రెండాకుల గుర్తుపై కాకుండా బీజేపీ కమలం గుర్తుపై ఎందుకు పోటీ చేస్తున్నాయని స్టాలిన్ నిలదీశారు. 'పడయప్ప' చిత్రంలోని ఓ డైలాగ్‌ను స్టాలిన్ ప్రస్తావిస్తూ 'పెళ్లికొడుకు ఈయనే.. కానీ ఆయన వేసుకున్న డ్రస్సు నాదే' అన్నట్టు అన్నాడీఎంకే పరిస్థితి ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం తమిళనాడులో ఎన్డీయే ప్రభుత్వం వస్తుందని చెబుతున్నారనే కానీ, ఈపీఎస్‌ను ముఖ్యమంత్రిని చేస్తామని కానీ, అన్నాడీఎంకే పేరు కానీ ప్రస్తావించడం లేదన్నారు.

### ఏడోసారి కూడా మనమే..

డీఎంకే ఏడోసారి కూడా అధికారంలోకి వస్తుందని స్టాలిన్ ధీమా వ్యక్తం చేశారు. ద్రవిడియన్ మోడల్ గవర్నమెంట్ కొనసాగుతుందన్నారు. ఎన్డీయే, ఆ కూటమి బానిసైన అన్నాడీంకే అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని ఊహించని కడగండ్లపాలు చేస్తారని, తమిళనాడు తమిళనాడు లాగానే ఉండాలి కానీ, ఉత్తర్‌ప్రదేశ్, మణిపూర్ తరహాలో హింసాత్మకంగా మారకూడదన్నారు. ఇందుకోసం తమిళనాడు రాష్ట్రం మొత్తం ఒకటిగా నిలిచి బీజేపీ–అన్నాడీఎంకే కూటమిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ద్రవిడయన్ మోడల్ ఇంజిన్ అనేది సూపర్–ఫాస్ట్ ఇంజిన్ అని, బీజేపీ డబ్బా మోడల్ ఇంజిన్ ముందు తలవంచదని స్పష్టం చేశారు.

# రంగారెడ్డిలో అక్రమంగా నిర్మించిన ఐదంతస్థుల భవనం కూల్చివేత

హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా పరిధిలోని శాస్త్రిపురం కాలనీలో అక్రమంగా నిర్మించిన ఐదంతస్థుల భవనాన్ని హైడ్రా అధికారులు కూలగొట్టారు. శాస్త్రపురం కాలనీలో సర్వే నెంబర్ 134/20లో సుమారు 6500 గజాల విస్తీర్ణంలో ఉన్న పార్క్ స్థలాన్ని కబ్జా చేసి భారీ భవన నిర్మాణాలు చేపట్టారు. ఈ అక్రమ నిర్మాణంపై హైడ్రా అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. పోలీసుల బందోబస్తు మధ్య హైడ్రా సిబ్బంది ఆపరేషన్ ప్రారంభించారు. అక్రమంగా నిర్మించిన నాలుగు నుండి ఐదు అంతస్తుల భవనాలను జెసిబిల సహాయంతో కూల్చివేశారు. పూర్తిగా నేలమట్టం చేస్తూ అధికారులు ముందుకు సాగుతున్నారు. ఈ చర్యలతో కాలనీలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ ధరలు పెరుగుతాయా: కేంద్ర ప్రభుత్వం ఏం చెప్పిందంటే?

భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు భారీగా పెరిగినప్పటికీ, దేశీయ ఎల్పీజీ, పెట్రోల్, డీజిల్ ధరలలో సమీప భవిష్యత్తులో ఎలాంటి మార్పు ఉండబోదని పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ బుధవారం స్పష్టం చేసింది. పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా దేశంలో వాణిజ్య సిలిండర్ ధర పెరిగిన విషయం తెలిసిందే. ఇతర దేశాల్లోని పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెరిగాయి. దీనితో త్వరలో ధరలు పెరుగుతాయని వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం



నుంచి కీలక ప్రకటన వెలువడింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఒడిదుడుకులు ఉన్నప్పటికీ, దేశీయ వినియోగదారులకు పాత ధరలకే ఇంధనం అందుబాటులో ఉంటుందని తెలిపింది. గృహ అవసరాలకు వినియోగించే 14.2 కేజీల సిలిండర్ ధరలను పెంచే ఉద్దేశం ప్రస్తుతానికి లేదని స్పష్టం చేసింది. వాణజ్య సిలిండర్ ధర స్వల్పంగా పెరిగిందని, దీనివల్ల సాధారణ గృహ వినియోగదారులపై ప్రభావం పడదని తెలిపింది. వాణిజ్య సిలిండర్ ధరలు పెరిగినప్పుడల్లా డొమెస్టిక్ సిలిండర్ల ధరలు పెరుగుతాయనే అపోహ సరికాదని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో రెండు నెలలకు సరిపడా పెట్రోలియం నిల్వలు అందుబాటులో ఉన్నట్లు తెలిపింది.

# రెండ్రోజుల తర్వాత మళ్లీ కళకళలాడిన భారత స్టాక్ మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నాడు భారీ లాభాలతో ముగిశాయి. గత రెండు రోజులుగా కొనసాగుతున్న నష్టాలకు బ్రేక్ పడింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 1,186.77 పాయింట్లు లాభపడి 73,134.34 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 348 పాయింట్లు పెరిగి 22,679.40 వద్ద క్లోజ్ అయింది. అమెరికా–ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పడతాయన్న ఆశలతో మార్కెట్లు ఉదయం భారీ లాభాలతో ప్రారంభమయ్యాయి. అయితే, సెషన్ చివరి గంటల్లో ఆ ఉత్సాహం కొంత తగ్గడంతో సూచీలు ఆరంభ లాభాల్లో కొంత భాగాన్ని కోల్పోయాయి. అయినప్పటికీ, చివరికి ప్లస్‌లోనే ముగియగలిగాయి. బెంచ్‌మార్క్ సూచీలతో పోలిస్తే బ్రాడర్ మార్కెట్లు మరింత మెరుగ్గా రాణించాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 2.24 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ సూచీ 3.24 శాతం చొప్పున పెరిగాయి. రంగాలవారీగా చూస్తే, నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ అత్యధికంగా లాభపడింది. కెమికల్, మీడియా రంగాల్లోనూ కొనుగోళ్ల మద్దతు కనిపించింది. అయితే, మార్కెట్ ట్రెండ్‌కు విరుద్ధంగా నిఫ్టీ హెల్త్‌కేర్, ఫార్మా రంగాలు నష్టాలతో ముగియడం గమనార్హం. టెక్నికల్ అంశాలపై విశ్లేషకులు స్పందిస్తూ, నిఫ్టీ 22,500 స్థాయిని నిలబెట్టుకోకపోతే అమ్మకాల ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఎగువన 23,000 స్థాయి కీలక నిరోధకంగా పనిచేస్తుందని పేర్కొన్నారు.







నకిరేకల్ నియోజకవర్గం :-
కేతేపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన లక్ష్మినారాయణ గారు నూతనంగా కొనుగోలు చేసిన జీజదీ వాహనాన్ని ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసి, రామ్మూర్తి గారు నూతనంగా కొనుగోలు చేసిన కారును ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు.. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు..







1). నకిరేకల్ మండలం నెల్లిబండ గ్రామానికి చెందిన యానాల మల్లారెడ్డి గారి దశదిన కర్మకు హజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి.,
2).నకిరేకల్ మండలం పాలెం గ్రామానికి చెందిన బెల్లి జనార్ధన్ గారి దశదిన కర్మకు హజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన.,
ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు






1).చిట్యాల మండలం ఎలికట్టె గ్రామానికి చెందిన బండారు సత్తయ్య కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి.,
2).చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన చిర్రగోని రాములు కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన.,
ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు
ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత పాల్గొన్నారు..



# భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ లకు విశ్వ సేవా రత్న బిరుదు ప్రధానం







**భువనగిరి టౌన్**

విశ్వకర్మ ఆర్ట్ ఫౌండేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో శ్రీ పరభవ నామ సంవత్సర ఉగాది వేడుకల సందర్భంగా విద్యా వైద్యము కళ, సాహిత్యము సేవారంగంలో ఉగాది పురస్కార ప్రధాన ఉత్సవం కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక రవీంద్ర భారతిలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బ్రహ్మశ్రీ మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, బ్రహ్మశ్రీ ఎమ్మెల్సీ డాక్టర్ దాసో శ్రావణ్ శాసన మండల సభ్యులు బ్రహ్మశ్రీ తల్లోజు ఆచారి జాతీయ బీసీ కమిషనర్, జోగు లంబ జిల్లా కలెక్టర్ లక్ష్మి నారాయణ, సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని విశ్వకర్మ లు వివిధ రంగాల్లో సేవలందిస్తూ ప్రతి ఒక్కరికి అభినందించారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ లో ఇటీవల మున్సిపల్ చైర్ పర్సన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ లకు సుదీర్ఘ కాలంగా ప్రజా సేవలందిస్తున్న సేవాలను గుర్తించి ఉగాది పురస్కారాల ప్రధానోత్సవాల భాగంగా విశ్వసేవారత్న బిరుదు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర విశ్వకర్మల సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు.

# టపాసులు పేలుడు ఘటనపై మంత్రి వాసశెట్టి దిగ్భ్రాంతి

**అమరావతి,**

: కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో సీజ్ చేసిన టపాసులు పేలిన ఘటనపై ఇన్‌ఛార్జి మంత్రి వాసంశెట్టి సుభాశ్ స్పందిస్తూ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనలో గాయపడిన పోలీసు సిబ్బందికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదానికి గల కారణాలను తక్షణమే తెలుసుకుని పూర్తి స్థాయి విచారణ జరపాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పోలీస్ స్టేషన్లలో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని మంత్రి ఆదేశించారు. సీజ్ చేసిన పేలుడు పదార్థాల నిల్వలో నిర్లక్ష్యం ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి పరిస్థితిపై సమీక్షించారు. ప్రమాదానికి గురైన ప్రాంగణంలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని సూచించారు.




# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారి ఆత్మకూరు మండలంలో పర్యటన వివరాలు

తేదీ:2 - 4 - 2026 -గురువారం

1.ఉదయం 9:00 గంటలకు మొరిపిరాల గ్రామంలో మహిళ భవనం శంకుస్థాపన చేసి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొని, సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తారు. అలాగే పోలిమరాజుల బావి గ్రామంలో వాటర్ ఫిల్టర్ ప్రారంభోత్సవంలో పాల్గొంటారు.

2.ఉదయం 10:00 గంటలకు మోదుగు గుంట గ్రామంలో మహిళ భవనం శంకుస్థాపన చేసి సిసి రోడ్డును ప్రారంభిస్తారు.




3.ఉదయం 11:00 గంటలకు సింగారంలో గ్రామంలో సిసి రోడ్డును ప్రారంభించి మహిళ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి, ప్రజాపాలన గ్రామ సభ లో పాల్గొంటారు.

4.మధ్యాహ్నం 12:00 గంటలకు కాల్వపల్లి గ్రామంలో మహిళా భవనం శంకుస్థాపన చేస్తారు.

5.మధ్యాహ్నం 1:00 గంటలకు సర్వేపల్లి గ్రామంలో హనుమాన్ విజయోత్సవ ర్యాలీ లో పాల్గొంటారు..అలాగే ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొని,మహిళ భవనం,సీసీ రోడ్డు ప్రారంభిస్తారు.

6.మధ్యాహ్నం 2:00 గంటలకు రాయపల్లి గ్రామంలో సీసీ రోడ్డు ప్రారంభం చేసి, అంగన్వాడి భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసి,ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొంటారు.

7.మధ్యాహ్నం 3:00 గంటలకు ఉప్పలపాడు గ్రామంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి,ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశంలో పాల్గొంటారు...







RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# ప్రజల సంపదపై ప్రైవేటు పెత్తనమే పి3

రాష్ట్రంలో నిర్మాణ దశలో ఉన్న 10 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడానికి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సంకల్పించింది. కొంత పెట్టుబడి పెడితే రెండు, మూడు సంవత్సరాల్లో పూర్తి చేయగలిగిన అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవన్న సాకుతో ప్రైవేటు కంపెనీలకు ధారాదత్తం చేస్తున్నారు. దీనిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రావడంతో స్వరం మార్చి, తాము ప్రైవేటుపరం చేయడం లేదని, యాజమాన్యం ప్రభుత్వ రంగంలోనే ఉంటుందని ముఖ్యమంత్రితో సహా ప్రభుత్వ నేతలు పదే పదే ప్రకటిస్తున్నారు. అయితే ఒక మంత్రి కేవలం




నిర్మాణం పూర్తి చేయడానికే కాంట్రాక్టరును మార్చామని చెప్పగా, మరొక మంత్రి నిర్మాణం పూర్తి చేసి నిర్వహణా బాధ్యత కూడా వారే చూస్తారని అన్నారు.

ఇలా మంత్రులు ఒకరికొకరు పొంతన లేకుండా మాట్లాడటమే కాకుండా వైసిపి స్వప్రయోజనాల కోసం నియమించిన కాంట్రాక్టర్లను మార్చినందువల్ల తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. మొత్తం ప్రైవేటీకరణ అంశాన్ని తెలుగుదేశం, వైసిపి ల మధ్య రాజకీయ వివాదంగా మార్చే ప్రయత్నం రెండు పార్టీలు చేస్తున్నాయి. ఈ వివాదం నడుస్తుండగానే ముఖ్యమంత్రి అసెంబ్లీలో మాట్లాడుతూ ప్రభుత్వం దగ్గర డబ్బు లేనందువల్ల ఆలస్యం కాకుండా త్వరగా పూర్తి చేయడానికి ప్రభుత్వంతో పాటు ప్రైవేటు భాగస్వామ్యమిచ్చామని 33 సంవత్సరాల తర్వాత ఇది తిరిగి ప్రభుత్వ స్వాధీనమవుతుందని చెప్పారు. ఇంతలోనే మాట మార్చి 66 సంవత్సరాల వరకు పొడిగించే అవకాశం ఉందని సెలవిచ్చారు. అంతేకాకుండా తన ప్రైవేటీకరణ పథకాలను సమర్ధించుకోడానికి చైనా సంస్కరణలతో పోలుస్తూ అసెంబ్లీలో పెద్ద ఉపన్యాసం చేశారు. ఈ మాటలు విన్నవారికి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసమే చిత్తశుద్ధితో ఆలోచిస్తున్నట్లు భ్రమలు కలిగే అవకాశం ఉంది. వేల కోట్ల రూపాయల విలువ చేసే ఈ 10 మెడికల్ కాలేజీలను పి3 కిందకు మార్చడం హేతుబద్ధమేనా? తద్వారా ప్రజలకు మేలు జరుగుతుందా లేదా? ఆలోచించాల్సిన అవసరం ఉంది.

## అబద్ధాలతో సమర్ధించుకోలేరు

గత ప్రభుత్వం 2021లో 17 మెడికల్ కాలేజీలను ప్రభుత్వరంగంలో అదీ ఎక్కువ భాగం వెనుకబడిన ప్రాంతాల్లో పెట్టేందుకు నిర్ణయించింది. స్థలాలు కొనుగోలు చేసింది. వీటికి కేంద్ర ప్రభుత్వం వివిధ రూపాల్లో 60 శాతం ఖర్చు భరిస్తుంది. 2024 నాటికి 5 కాలేజీలు పూర్తయి నడుస్తున్నాయి. మరో రెండు కాలేజీలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నా ఎన్నికల అనంతరం కూటమి ప్రభుత్వం ఆపేసింది. ఫ్యాకల్టీని వెనక్కి పంపింది. కేంద్రం కేటాయించిన మెడికల్ సీట్లను తిరస్కరించింది. మిగతావి 20 నుండి 70 శాతం మధ్య నిర్మాణ దశలో ఉన్నాయి. అయితే అదే సమయంలో 107 జీవో తెచ్చి సగం సీట్లు సెల్ఫ్ ఫైనాన్స్ పేరుతో ప్రభుత్వమే అమ్మకానికి పెట్టింది. దీన్ని నాడు వామపక్షాలతో సహా టిడిపి కూడా వ్యతిరేకించింది. ఇప్పుడదే పార్టీ మాట తప్పి మొత్తానికి మొత్తం ప్రైవేటుకి అప్పగిస్తున్నది. తమ తప్పును సమర్ధించుకోడానికి ఆ పది కాలేజీల నిర్మాణం అసలు ప్రారంభమే కాలేదని, ఒట్టి స్థలాలు మాత్రమే ఉన్నాయని సెల్ఫీలు దిగి జనాన్ని తప్పుదారి పట్టిస్తున్నది.

## చంద్రబాబు సమర్ధతకు ఇది పరీక్ష

గత ప్రభుత్వ అనుభవాన్ని బట్టి వీటిని రాబోయే నాలుగైదు ఏళ్లలో పూర్తి చేయవచ్చు. చంద్రబాబు ప్రభుత్వం సమర్ధవంతమైందని చెప్పుకుంటున్నారు కాబట్టి మూడేళ్లల్లో కూడా పూర్తిచేయవచ్చు. తమ సమర్ధతను నిరూపించుకోవడానికి మంచి అవకాశం వచ్చినా పి3 పేరుతో వీటిని ప్రైవేటు కంపెనీలకు ధారాదత్తం చేయడాన్ని ఏమనాలి? దీని వల్ల ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకే కాదు అగ్ర కులాల్లోని పేద విద్యార్థులకు కూడా అవకాశాలు తగ్గిపోతాయి. పేద, మధ్య తరగతి వర్గాలకు వైద్యం దూరమవుతుంది. ఇప్పటి వరకు ఎంతో కొంత అందుబాటులో ఉన్న ఎన్‌టిఆర్ వైద్యసేవ ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల పాలైంది.

# ఎమిరేట్స్ విమానాల్లో పవర్ బ్యాంక్‌లు నిషేధం

**దుబాయ్:**

యుఎఇ జాతీయ విమానయాన సంస్థ ఎమిరేట్స్ విమానాల్లో పవర్ బ్యాంక్‌ల వాడకాన్ని నిషేధించింది. ఈ నిర్ణయం అక్టోబర్ 1 నుండి అమల్లోకి వచ్చింది. కొత్త నిబంధన ప్రకారం, ప్రయాణీకులు తమ క్యాబిన్ బ్యాగేజీలో 100 వాట్-అవర్స్ కంటే తక్కువ సామర్థ్యం గల పవర్ బ్యాంక్‌ను తీసుకెళ్లవచ్చు. కానీ పవర్ బ్యాంక్‌ను విమానం అంతటా ఉపయోగించకూడదు. స్మార్ట్‌ఫోన్‌లు, టాబ్లెట్‌లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఛార్జ్ చేయడానికి లేదా విమానం సీటులోని విద్యుత్ సరఫరాను ఉపయోగించి పవర్ బ్యాంక్‌లను రీఛార్జ్ చేయడానికి పవర్ బ్యాంక్‌లను ఉపయోగించలేరు. ప్రమాదాలను తగ్గించడానికి, భద్రతను దృష్టిలో ఉంచుకోవడానికి ఈ చర్య తీసుకున్నట్లు ఎమిరేట్స్ అధికారులు తెలిపారు. అన్ని ఎమిరేట్స్ విమానాల్లో సీటులో ఛార్జింగ్ సౌకర్యాలు ఉన్నాయి. అయితే, ప్రయా




ణీకులు తమ ప్రయాణాన్ని ప్రారంభించే ముందు %-% ముఖ్యంగా సుదూర విమానాల్లో %-% తమ పరికరాలను పూర్తిగా ఛార్జ్ చేయాలని ఎమిరేట్స్ తెలిపింది. ప్రయాణీకుల చేతుల్లో ఉన్న అన్ని పవర్ బ్యాంక్‌లు సామర్థ్యం, రేటింగ్ సమాచారాన్ని కలిగి ఉండాలి. పవర్ బ్యాంక్‌లను విమానం యొక్క ఓవర్‌హెడ్ స్టోవేజ్ బిన్‌లో ఉంచకూడదని ఎమిరేట్స్ ఆంక్షలు జారీ చేసింది. వాటిని సీటు జేబులో లేదా వాటి ముందు సీటు కింద ఉన్న బ్యాగ్‌లో ఉంచాలి. చెక్డ్ లగేజీలో పవర్ బ్యాంకులు అనుమతించబడవు. పవర్ బ్యాంకులలో ఉపయోగించే లిథియం బ్యాటరీల వల్ల కలిగే ప్రమాదాలను నివారించడానికి ఈ చర్య తీసుకోబడిందని వారు పేర్కొన్నారు.

## యుద్ధ విమానాల తయారీ పోటీలో అదానీ, టాటా..

న్యూఢిల్లీ : ఐదో తరానికి చెందిన యుద్ధ విమానాలను తయారు చేసేందుకు ఏడు భారతీయ కంపెనీలు రక్షణ మంత్రిత్వ శాఖకు బిడ్లు సమర్పించాయి. అమెరికా, రష్యా, చైనా దేశాలు ఈ తరహా యుద్ధ విమానాలను దేశీయంగానే తయారు చేసుకుంటున్నాయి. వాటి సరసన చేరాలని నిర్ణయించుకున్న రక్షణ శాఖ దేశీయ కంపెనీల నుంచి బిడ్లను ఆహ్వానించింది. అత్యాధునిక మధ్య శ్రేణి యుద్ధ విమానాల (ఎఎంసిఎ) తయారీకి ప్రముఖ సంస్థలైన ఎల్ అండ్ టి, హాల్, అదానీ డిఫెన్స్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్, కల్యాణ్ స్ట్రాటజిక్ సిస్టమ్స్ ముందుకు వచ్చాయి. 2030వ దశకం మధ్య నాటికి ఈ విమానాలు రక్షణ శాఖకు అందుతాయి.

# తొలి ట్రిలియనీర్ దిశగా కుబేర ఎలాన్‌మస్క్ రికార్డు ..!

**ఇంటర్నెట్ :**

ఎలాన్‌మస్క్ రికార్డు సృష్టించారు. ఫోర్బ్స్ ప్రకారం %% ఎలాన్ మస్క్ చరిత్రలో తొలి వ్యక్తిగా 500 బిలియన్ డాలర్లకుపైగా సంపత్తి కలిగిన వ్యక్తిగా నిలిచారు. ఇది ప్రధానంగా టెస్లా షేర్ల విలువ పెరగడం, ఆయన ఇతర కంపెనీలు.. ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐ, రాకెట్ కంపెనీ స్పేస్‌ఎక్స్.. విలువ పెరగడం వల్ల సాధ్యమైంది. బుధవారం మధ్యాహ్నం ఫోర్బ్స్ బిలియనేర్స్ జాబితాలో మస్క్ సంపత్తి 500.1 బిలియన్ డాలర్లుగా నమోదైంది. టెస్లా షేర్లు బుధవారం సుమారు 4 శాతం పెరిగి, మస్క్ సంపత్తిలో మరో 7 బిలియన్ డాలర్లు చేరువయ్యాయి. ఈ ఏడాదిలో టెస్లా షేర్లు 14 శాతం పైగా పెరిగాయి. సెప్టెంబర్ 15 నాటికి మస్క్ టెస్లాలో 12.4 శాతం వాటా కలిగి ఉన్నారు.

## టెస్లా బోర్డు మస్క్‌కి 1 ట్రిలియన్ డాలర్లు పరిహార ప్రణాళిక

వాహన అమ్మకాలు తగ్గడం, లాభాల ఒత్తిళ్లు వంటి సమస్యలతో టెస్లా షేర్లు "ప్రధాన ఏడు టెక్ కంపెనీలు" టెక్ స్టాక్‌లలో తక్కువ పెరుగుదల చూపాయి. ఇటీవల మస్క్ సుమారు 1 బిలియన్ డాలర్లు విలువైన టెస్లా షేర్లు కొని, కంపెనీ భవిష్యత్తుపై విశ్వాసం చూపించారు. గత నెలలో టెస్లా బోర్డు మస్క్‌కి 1 ట్రిలియన్ డాలర్లు పరిహార ప్రణాళిక ప్రతిపాదించింది, అలాగే ఆయనకు ఎక్కువ వాటా ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంది. ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐ, స్పేస్‌ఎక్స్ కంపెనీల విలువ కూడా ఈ ఏడాదిలో పెరిగాయి. జూలైలో ఎక్స్ ఎఐ విలువ సుమారు 75 బిలియన్ డాలర్లుగా ఉంది. సిఎన్‌బిసి ప్రకారం %% ఎక్స్ ఎఐ 200 బిలియన్ విలువను సాధించడానికి ప్రయత్నిస్తోంది. కానీ మస్క్ ఆ సమయంలో ఇలాంటి ప్లాన్ లేదని చెప్పారు.రానున్న రోజుల్లో మార్కెట్ విలువను భారీగా పెంచేందుకు టెస్లా ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. రానున్న రోజుల్లో రోబోట్యాక్సీ, ఏఐ మార్కెట్ విస్తరణ వంటి లక్ష్యాలను పెట్టింది. ఈ పనితీరు లక్ష్యాలను ఎలాన్‌మస్క్ సాధిస్తే ప్రతిపాదిత ప్రోత్సాహక ప్యాకేజీ కింద ఆయనకు భారీగా షేర్లు సమకూరనున్నాయి. దాదాపు 900 బిలియన్ డాలర్లు సమకూరనున్నట్లు అంచనా. దాంతో ఆయన సంపద విలువ ట్రిలియన్ డాలర్లు దాటిపోవచ్చని అంచనా. అయితే ప్రస్తుతం ఆయన కొన్ని సవాళ్లను ఎదుర్కొంటున్నారు. చైనాలోని బీవైడీ తదితర కంపెనీల నుంచి పోటీ కూడా పెరిగింది. జర్మనీలో కూడా అమ్మకాలు పడిపోయాయి. ఈయూ దేశాల్లోను ఇదే పరిస్థితి. భారీ విస్తరణ అంచనాలను వెల్లడించింది.

## రెండవ అతి సంపన్నుడిగా లారీ ఎల్లిసన్

స్పేస్‌ఎక్స్ సుమారు 400 బిలియన్ డాలర్ల విలువతో ఇన్సైడర్ షేర్లు విక్రయించి నిధులు సమీకరించడానికి ప్రయత్నిస్తోందని జూలైలో బ్లూమ్బెర్గ్ తెలిపింది. ఈ కంపెనీల విలువ పెరగడం వల్ల మస్క్ సంపత్తి ఇప్పటివరకు రానంత ఎక్కువ స్థాయికి చేరింది. ఒరాకిల్ స్థాపకుడు లారీ ఎల్లిసన్ రెండవ అతి సంపన్నుడిగా, సుమారు 350.7 బిలియన్ డాలర్లు సంపత్తి కలిగి ఉన్నారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

# గూగుల్‌లో 100 మంది ఉద్యోగులపై వేటు

**గూగుల్ :**

టెక్ దిగ్గజం గూగుల్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసింది. క్లౌడ్ విభాగంలో డిజైన్ సంబంధిత రంగాల్లో పనిచేసే 100 మందిని ఈ వారం తొలగించినట్లు సీఎన్‌బీసీ వెల్లడించింది. వీరిలో క్వాంటిటేటివ్ యూజర్ ఎక్స్‌పీరియన్స్ రీసెర్చ్ బృందం, ప్లాట్‌ఫామ్ అండ్ సర్వీస్ ఎక్స్‌పీరియన్స్ టీం లో సభ్యులు అధికంగా ఉన్నారు.వీరు వినియోగదారుల తీరును డేటా, సర్వేలు, రీసెర్చ్ ఆధారంగా విశ్లేషించే రోల్స్‌లో పనిచేస్తున్నారు. వీరు ఇచ్చే సమాచారం ఆధారంగా గూగుల్ ప్రొడక్ట్‌లను డిజైన్ చేస్తుంది. దీంతోపాటు కొన్నిరకాల క్లౌడ్ డిజైన్ టీమ్‌లను సగానికి కుదించినట్లు తెలుస్తోంది. తాజాగా ఉద్యోగాలు కోల్పోయినవారిలో అత్యధికంగా అమెరికన్లే ఉన్నారు. ఇక మిగిలినవారిని ప్రత్యామ్నాయ పోస్టుల్లో నియమించింది. కృత్రిమ మేధలో కీలకంగా మారేందుకు గూగుల్ చేపట్టిన పున: వ్యవస్థీకరణలో భాగంగానే ఈ లేఆఫ్‌లు విధించారు. గత నెల జెమినీ, ఏఐ ఓవర్ వ్యూ విభాగాల్లో పనిచేస్తున్న 200 మందికి పైగా కాంట్రాక్ సిబ్బందిని గూగుల్ తొలగించింది. ఈ చర్యలతో ఆ సంస్థలోని చాలామంది సిబ్బందిలో ఉద్యోగ భద్రత, తక్కువ వేతనాలు వంటివాటిపై ఆందోళన చెందుతున్నారని వైర్డ్ సంస్థ కథనంలో పేర్కొంది. అయితే ఉద్యోగులు పని వాతావరణంపై మేనేజ్‌మెంట్‌ను ప్రశ్నించినందుకే ఈ చర్యలు తీసుకొన్నట్లు ప్రచారం కూడా జరిగింది. ఇక ఈ ఏడాది ప్రారంభంలో క్లౌడ్ విభాగంలో సిబ్బందిని గణనీయంగా తగ్గించింది. తమ వ్యాపారానికి కీలక విభాగాలకు దృష్టిసారించాల్సిన అవసరం ఉందని నాడు గూగుల్ పేర్కొంది. గ్లోబల్ బిజినెస్, ప్లాట్‌ఫామ్స్ అండ్ డివైజెస్ డివిజన్‌లో కూడా తన సిబ్బందిని తగ్గించుకుంది. ఇక 2025 ప్రారంభంలో మానవ వనరుల విభాగం, హార్డ్‌వేర్, సెర్చ్, యాడ్స్, మార్కెటింగ్, ఫైనాన్స్, కామర్స్ విభాగాల ఉద్యోగులకు వాలంటరీ ఎగ్జిట్ ప్యాకేజీని ప్రకటించింది.

## మిడిల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి

గూగుల్ మేనేజ్‌మెంట్‌లోని వరుస క్రమాన్ని బాగా తగ్గిస్తోంది. మూడోవంతు మధ్యస్థాయి మేనేజర్లను తొలగించింది. చిన్న టీంలను పర్యవేక్షించేవారు ఈ జాబితాలో ఉన్నారు. నిర్ణయాలు వేగంగా తీసుకోవడం, కార్యకలాపాలను ఓ దారిలోకి తీసుకురావడానికి ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. 2024 డిసెంబర్ నాటికి లేఆఫ్‌ల తర్వాత 1,83,323 మంది ఉద్యోగులు ఈ సంస్థలో పనిచేస్తున్నారు.

# మిర్యాలగూడ మున్సిపాలిటీలో శానిటరీ ఇన్స్పెక్టర్‌గా విశిష్ట సేవలు అందించిన శ్రీ వెంకటరమణ గారు పదవి విరమణ కార్యక్రమం ఎంతో గౌరవప్రదంగా జరిగింది.



ఈ కార్యక్రమానికి గౌరవనీయ ఎమ్మెల్యే శ్రీ బత్తుల లక్ష్మా రెడ్డి గారు, మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి చిలుకూరి సుధ బాలకృష్ణ గారు, మున్సిపల్ కమిషనర్ గారు, వైస్ చైర్మన్ శ్రీమతి గుడిపాటి శిరీష నవీన్ గారు పాల్గొని, ఆయన చేసిన సేవలను కొనియాడుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే వార్డు కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ నాయకులు కూడా శ్రీ వెంకటరమణ గారిని అభినందిస్తూ, ఆయనకు ఆరోగ్యంతో కూడిన సుఖశాంతులు కలగాలని ఆకాంక్షించారు.

శ్రీ వెంకటరమణ గారి సేవలు మున్సిపాలిటీ అభివృద్ధిలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయి. ఆయనకు పదవి విరమణ అనంతరం ఆనందం కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.



ఇవాళ తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీ కొండా సురేఖ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన సిద్దిపేట జిల్లా ఆర్టీఏ మెంబెర్ మరియు ఓబీసీ సెల్ చైర్మన్ డాక్టర్ సూర్య వర్మ....



ఈరోజు తెలంగాణ రాష్ట్ర బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజా సంక్షేమ శాఖ రథసారథి . ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల మరియు వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు .గౌరవ శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సార్ గారికి ప్రత్యేక హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ అనునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలకు మంచి సేవ చేస్తూ ఆపదలో ఉన్నప్పుడు ఓదార్చి ఆదుకుంటూ. అనునిత్యం పార్టీకి సేవలందిస్తూ. మంచి పేరు సంపాదించి .మరింత ఉన్నతమైన స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతున్ని వేడుకుంటూ నాము మంత్రివర్యులకు మరోసారి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుచున్నాము.

ఆర్టీఏ మెంబర్.
దూట రాజేశ్వర్.
అదిలాబాద్ జిల్లా.




"ప్రజా పాలనకు ప్రతిపక్షాలే సాక్ష్యం -- ప్రియతమ నాయకులు గౌరవనీయులు పెద్దలు సీఎం శ్రీ రేవంత్ రెడ్డీ నాయకత్వానికి జేజేలు"

--- హెచ్.ఆర్. మోహన్, వాయిస్ ఆఫ్ వాయిస్ లెస్

తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న ప్రజా పాలన ఒక కొత్త దిశగా, ప్రజాస్వామ్య విలువలకు అద్దం పట్టే విధంగా ముందుకు సాగుతోంది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఏ రేవంత్ రెడ్డీ నాయకత్వంలో రాష్ట్రం సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం వంటి అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పునర్నిర్మాణ దిశగా అడుగులు వేస్తోంది. ఈరోజు అత్యంత విశేషమైన విషయం ఏమిటంటే --- అధికార పార్టీనే కాదు, ప్రతిపక్ష పార్టీలకు చెందిన శాసనసభ్యులు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు సైతం ఈ ప్రభుత్వ పనితీరును మెచ్చుకుంటూ బహిరంగంగా అభినందనలు తెలియజేస్తున్నారు. ముఖ్యంగా బి ఆర్ ఎస్ మరియు బి జె పి నాయకులు కూడా సీఎం గారి పాలనపై సానుకూలంగా స్పందించడం ప్రజా పాలనకు ఒక గొప్ప నిదర్శనం.



ఈరోజు బాబు జగ్జీవన్ రావు మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గార్ల జయంతి ఉత్సవాల సమీక్ష సమావేశం సూర్యాపేట కలెక్టరేట్లో నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ నాయకత్వంలో జిల్లా అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ మాదిగ ఆధ్వర్యంలో ఈ సమావేశానికి హాజరు కావడం జరిగింది ఈ కార్యక్రమానికి మాదిగ కార్మిక శాఖ రాష్ట్రఅధ్యక్షులు చింతాబాబు మాదిగ రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుక జానయ్య మాదిగ దుబ్బ రమేష్ మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి గూడ పురి ఉపేందర్ జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు మాదిగనియోజకవర్గ ఇన్చార్జి చింత సైదులు మాదిగ కనుక చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మంత్రి అడ్డూరి లక్ష్మణ్ జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఇటికే రాజు





**అన్వేషనేత్రం,ప్రతినిధి ఏప్రిల్ 1:**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని కంద నగర్ చౌరస్తాలో బుధవారం కార్మిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఇటికే రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఇటికే రాజు మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి... మాదిగ జాతి ముద్దుబిడ్డ... రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నుండి మంత్రి స్థాయికి ఎదిగిన మాదిగ సమాజానికి చెందిన మంత్రి అడ్డూరి లక్ష్మణ్.. భవిష్యత్తులో ఉన్నత పదవులు పొంది రాజకీయంగా ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజలకు తీసుకెళ్తూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు గడప గడపకు తిరిగి ప్రజా ప్రభుత్వం చేస్తున్న ప్రజా ప్రణాళిక , అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## శుభాకాంక్షలు

డైనమిక్ పోలీస్ ఆఫీసర్ శ్రీ అంగోత్ బాలకోటి నాయక్ గారు ్ు నుండి ్ు (సూపరిండెండ్ ఆఫ్ పోలీస్) గా పదోన్నతి పొందిన సందర్భంగా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన నందికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గొడవర్తి రాజప్రసాద్ గారు భగవాన్ నాయక్ గారు








# పుదుచ్చేరిలోని లాస్పేట్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎం. వైద్యనాథన్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్..





మంత్రి పొన్నం ప్రభాకర్ తో ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వైద్యనాథన్ , ఎఐసిసి జనరల్ సెక్రటరీ ముకుల్ , సిఎల్పీ నేత ఖాజా నిజాముద్దీన్ , ఎఐసిసి సెక్రటరీ అంజలి ..పుదుచ్చేరి లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్..వైద్యనాథన్ ప్రజల మనిషి నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పై మనకు అండగా ఉండే వ్యక్తి వైద్యనాథన్ కి ఓటు వేసి గెలిపించాలని కోరారు..పుదుచ్చేరి లో ఈసారి అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం అని..ప్రజలంతా కాంగ్రెస్ వైపు ఉన్నారని తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్..లాస్పేట్ నియోజకవర్గ కేంద్రంలో వాడవాడలా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ప్రచారం నిర్వహించిన మంత్రి పొన్నం ప్రభాకర్







నూతన వధూవరులను ఆశీర్వదించిన తొర్రూరు మాజీ ప్రథమ పౌరులు ఈరోజు తొర్రూరు పట్టణ వాస్తవ్యులు శ్రీమతి శ్రీ కొల్లవజ్జల రాధిక -రమేష్ శర్మ దంపతులకు పుత్రిక డా:: హర్షిని శర్మ -అచ్యుత్ శర్మ ల వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పెదగాని సోమన్న గారు మరియు చాపల బాపురెడ్డి గారు ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ వార్డ్ మెంబర్ భూసాని ఉప్పలయ్య గారు,మిత్ర శ్రీనివాస్ గారు, చాపల వాసుదేవ రెడ్డి గారు మరియు పాల శ్రీనివాస్ గారు తదితరులు తన వధువులను ఆశీర్వదించడం జరిగింది.



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాదిగలకు ఏబీసీడీ వర్గీకర్ణ జరగాలని జరిగితే మాదిగలు మాదిగ ఉపకులాలు అభివృద్ధి లోకి వస్తయనే ఉద్దేశం తో కుటుంభాన్ని వదలి జాతి కోసం 30 సంవత్సరాల పోరాటంలో ముందుండి పోరాటం చేసి విజయంలో జాతి బిడ్డగా విరోచి తంగా పోరాడిన వాళ్ళతో ముందు వరుసలో ఉన్న వ్యక్తి మన మేడి పాపన్న మాదిగ గారితో
ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కోహిర్ లాజర్

# పార్లమెంట్‌లో తెలంగాణ హక్కులపై గట్టిగా స్వరం వినిపించిన పెద్దపల్లి ఎంపీ

పార్లమెంట్‌లో మాట్లాడిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ తెలంగాణ హక్కులు, నీళ్లు, నిధులు, నియామకాల అంశాలపై విస్తృతంగా ప్రస్తావించారు. 1969 తెలంగాణ ఉద్యమాన్ని గుర్తుచేస్తూ, అప్పటి పోరాట స్ఫూర్తి ఇప్పటికీ అవసరమేనని అన్నారు. ఆ సమయంలో కాకా వెంకట స్వామి సహా అనేక మంది నాయకులు తెలంగాణ కోసం చేసిన త్యాగాలను స్మరించారు."నీళ్లు, నిధులు, నియామకాలలో తెలంగాణకు అన్యాయం జరుగుతుందనే కారణంతోనే ఉద్యమం జరిగింది. కానీ ఈ రోజు వరకు ఇచ్చిన హామీలు పూర్తిగా అమలు కాలేదు" అని ఆయన పేర్కొన్నారు.నీటి అంశంలో ముఖ్యంగా కృష్ణా నది మరియు గోదావరి నది నీటి నిర్వహణపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిపాదిత బంకచల్ల ప్రాజెక్టు అమల్లోకి వస్తే, తెలంగాణకు హక్కుగా రావాల్సిన సుమారు 200 టీఎంసీల నీరు మళ్లించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దీని ప్రభావంతో ఉత్తర తెలంగాణ, ముఖ్యంగా పెద్దపల్లి ప్రాంతం ఎండబారే పరిస్థితి తలెత్తుతుందని రికార్డులో ఉంచాలని కోరారు.కేంద్ర నిధుల కేటాయింపులో అసమానత ఉందని విమర్శిస్తూ, తెలంగాణను నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. రైల్వే ప్రాజెక్టుల కేటాయింపులో కూడా నిధుల పంపిణీ సమానంగా జరగడం లేదని పేర్కొన్నారు.విమానాశ్రయాల విషయంలో కూడా తీవ్ర అసమానత ఉందని ఆయన ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్‌లో అనేక విమానాశ్రయాలు ఉండగా, తెలంగాణలో మాత్రం పరిమిత సదుపాయాలే ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా పెద్దపల్లి ప్రాంతంలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని ఎన్నోసార్లు డిమాండ్ చేసినప్పటికీ పురోగతి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.పోలవరం ప్రాజెక్టు కారణంగా భద్రాచలం, కొత్తగూడెం ప్రాంతాల్లో వెనుకజల సమస్యలు తీవ్రమవుతున్నాయని, దాదాపు రెండు లక్షల మంది ప్రజల భద్రతకు ముప్పు




ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పరిశ్రమల విషయంలో పరిశ్రమల మార్గం, అర్ధవాహక తయారీ కేంద్రం వంటి ప్రాజెక్టులు తెలంగాణకు రావాల్సి ఉండగా ఇతర ప్రాంతాలకు మళ్లుతున్నాయని అన్నారు. రైతులు, ప్రజలు నష్టపోతున్నారని పేర్కొన్నారు."తెలంగాణ హక్కుల విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. ఈ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి" అని ఎంపీ గడ్డం వంశీ కృష్ణ పార్లమెంట్‌లో స్పష్టం చేశారు.జైహింద్... జై తెలంగాణ.




టి ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా పక్షాన హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

## ప్రభుత్వ ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా రేపు రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు




రేపు రాష్ట్రవ్యాప్తంగా 12,760 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు.గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రణాళిక రూపకల్పనకు నిర్ణయం.
ప్రతి గ్రామసభలో విధిగా ఫిర్యాదు బాక్సులు ఏర్పాటుకు ఆదేశాలు.రాష్ట్రవ్యాప్తంగా ఒకే తరహాలో గ్రామ సభలు నిర్వహణకు ఏర్పాట్లు..
నేనావత్ దేవరన్ నాయక్
కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు












అన్వేషనేత్రం

## పేటలో చికెన్ సెంటర్ల బంద్ - భారీ నిరసన ర్యాలీ



**సూర్యాపేట, ఏప్రిల్ 1, అన్వేషనేత్రం :**

కార్పోరేట్ ఫౌల్ట్రీ యజమానులు సిండికేట్ గా మారి, టెండర్లకు చిన్న దుకాణాలకు ఇచ్చే మార్జిన్ ను తగ్గించడంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ సూర్యాపేట పట్టణ చికెన్ సెంటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చికెన్ షాపులు బంద్ పెట్టి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు టి. తిరుమల్ రెడ్డి,సంఘం గౌరవాధ్యక్షులు ఎస్.కె. అఫ్జల్ మాట్లాడుతూ కార్పోరేట్ ఫౌల్ట్రీ యజమానులు రోజుకో విధంగా చికెట్ ధర నిర్ణయించడంతో తాము ఇబ్బందులు పడుతున్నామని వినియోగదారుల చేత మాటలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఫౌల్ట్రీ యజమానులతో ప్రభుత్వం చర్చలు జరిపి మాకు చిన్న చిన్న చికెన్ షాపులకు న్యాయం చేయాలన్నారు. కార్పోరేట్ పౌల్ట్రీఫాంలు తమ బాధను అర్థం చేసుకొని గతంలో ఇచ్చిన మాదిరిగానే మార్జిన్ ఇచ్చి వ్యాపారాలు సజావుగా సాగేలా సహకరించాలన్నారు. వినియోగదారులు కూడా జరుగుతున్న పరిణామాలను, చికెన్ దుకాణాల యజమానులు ఎదుర్కొంటున్న పరిస్థితిని అర్థం చేసుకొని సహకరించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వి.వి.రెడ్డి. సైదులు, కిరణ్ రెడ్డి ఎజాజ్, ఇంతియాజ్, మణికంట అనంతు, అయుబ్ ఖాన్, రాయాల్ మాలిక్, ఆర్.ఆర్.వెంకటేష్, రేష్మా ఫరీద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులు కలిసిమెలిసి పనిచేయాలి



**సూర్యాపేట, ఏప్రిల్ 1, అన్వేషనేత్రం :**

ఆర్యవైశ్యులు కలిసిమెలిసి పనిచేయాలని సమాజ సేవలో తమ వంతు పాత్రను పోషిస్తున్న ఆర్యవైశ్యులు కులంలోని పేదవారికి అండగా నిలబడాలని ఆర్యవైశ్య జిల్లా సంఘం క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బండారు రాజా అన్నారు. ఆర్యవైశ్యులు నిర్వహించే ప్రతి కార్యక్రమం లో తన సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. బండారు రాజ పుట్టినరోజు సందర్భంగా స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు ఆయన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, ఆర్య వైశ్య సంఘం నాయకులు రాచకొండ శ్రీనివాసు, కలకోట లక్ష్మయ్య, బెలిదె శ్రీనివాసులు, మిట్టపల్లి రమేష్, బిక్కుమళ్ల ఉపేందర్, గోపారపు రాజు, బొల్లం సురేష్, భోనగిరి విజయ్, యామా సంతోష్, వెంపటి శబరినాథ్, జూలకంటి నాగరాజు, బజ్జూరి శ్రీనివాస్, తెరటపల్లి సతీష్, శ్రీరంగం రాము, మహంకాళి సోమయ్య, గుడుగుంట్ల విద్యాసాగర్, ఇంకా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## తొర్రురు మండల కేంద్రంలో సర్పంచ్ ఎన్నికలపై సమీక్ష సమావేశం నిర్వహించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు..

తొర్రురు మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో తొర్రురు మండలం అమ్మాపురం గ్రామంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఓటమి చెందిన అంశంపై టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని ఎన్నికల ఫలితాలపై విశ్లేషణ చేశారు.ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. ఓటమి కారణాలను లోతుగా విశ్లేషించి భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు ఎదురుకాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామస్థాయిలో పార్టీ బలాన్ని పెంపొందించడానికి నాయకులు మరియు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని,





ప్రజలతో మరింత దగ్గరగా ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు.అలాగే, పార్టీ కార్యకర్తల కృషిని అభినందిస్తూ, కొద్దిపాటి లోపాల వల్లే ఓటమి ఎదురైందని పేర్కొన్నారు. భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో విజయాన్ని సాధించేందుకు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో పార్టీ బలోపేతానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ, పార్టీ బలోపేతానికి అవసరమైన చర్యలపై చర్చించారు. భవిష్యత్తులో పార్టీ మరింత బలంగా ముందుకు సాగేందుకు అందరూ ఐక్యంగా కృషి చేయాలని నిర్ణయించారు.



# ఓయూలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ జన్మదిన వేడుకలు..

### ఘనంగా నిర్వహించిన ఓ యూ జేఏసి చైర్మెన్ కొత్తపల్లి తిరుపతి విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేసిన ఓయూ జెఏసి చైర్మన్ కొత్తపల్లి తిరుపతి..

**అన్వేషనేత్రం ప్రతినిధి**

ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పుట్టినరోజు వేడుకలను ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ఓయూ సోషియాలజీ ప్రొఫెసర్ రామ్ షెఫర్డ్, నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సోమ భావన గౌడ్, తెలంగాణ బహుజన సంఘం అధ్యక్షులు వేల్పుల సంజయ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కేక్ కట్ చేసి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు మెటీరియల్ ను పంపిణీ చేశారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో మొక్కను నాటారు మరియు అన్నదానం కార్యక్రమం చేయడం









జరిగింది.ఈ సందర్భంగా కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ రానున్న రోజుల్లో మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఓయూ అభివృద్ధిలో అడ్లూరి లక్ష్మణ్ పాత్రను కొత్తపల్లి తిరుపతి కొనియాడారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో లక్ష్మణ్, భీమ్ రావు నాయక్, రాజేందర్, చరణ్, అరుణ్, బరిగెల రాజు, చందు, ప్రవీణ్, రమేష్, కరుణాకర్, ప్రణయ్, శ్రీను, మల్లికార్జున్, శేఖర్, నరేందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేందుకు అందరూ సహకరించాలి

**సూర్యాపేట, ఏప్రిల్ 1, అన్వేషనేత్రం**

: మహనీయుల జయంతి ఉత్సవాలను వారి స్ఫూర్తితో ఘనంగా నిర్వహించుకునేందుకు అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు.ఏప్రిల్ నెలలో నిర్వహించు కోనున్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతుల నేపథ్యంలో ఏర్పాట్ల పై బుధవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన ముందస్తు సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహనీయుల జయంతి సందర్భంగా వారిని ఆదర్శంగా తీసుకొని వారి సంక్షేమానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.మహనీయుల చరిత్ర అందరికీ తెలిసేలా విద్యా సంస్థల్లో వ్యాచరచన పోటీలు నిర్వహించాలని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అందరూ ఆలోచించాల్సిన అవసరం ఉందని చెప్పారు.ప్రణాళిక బద్ధంగా ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా కార్యక్రమం జరుగు ప్రదేశంలో మంచినీరు, టెంట్లు ఏర్పాట్లు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమాజం అంటే అన్ని వర్గాల ప్రజలు ఒక్కటేనని కులమతాలకు అతీతంగా అన్ని వర్గాలకు చెందిన ప్రజా ప్రతినిధులను, నాయకులను, ప్రజలను కార్యక్రమానికి ఆహ్వానించాలని కోరారు.తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం చేపట్టిందని అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించేందుకు నేడు మున్సిపాలిటీ,గ్రామపంచాయతీలో గ్రామ సభలను





నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజలు తమ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. సమాజంలో మార్పు రావడానికి అందరి సహకారం అవసరమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎస్సీల అభివృద్ధి కొరకు ఎస్సి సబ్ ప్లాన్ తీసుకురావడం జరిగిందని, సమస్యల పరిష్కారానికి సమగ్రంగా అందరూ కలిసి ముందుకు వెళ్తే భవిష్యత్లో అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అమ్మ ఆదర్శ, గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు, మరమ్మతుల కొరకు జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో నిధులు కేటాయించడం జరిగిందని మరియు అన్ని సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం, కాస్మోటిక్ చార్జీలు అందించడం జరుగుతుందని, మిగిలిన సమస్యలపై నివేదిక అందిస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరలో పరిష్కరిస్తామని వెల్లడించారు. తుంగతుర్తి లో 5 లక్షలతో నిర్మిస్తున్న అంబేద్కర్ భవన్ కోసం ప్రత్యేక కేటగిరి కింద నిధులు మంజూరు చేస్తామని, ఏప్రిల్ 14 వరకు అన్ని పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని ప్రకటించారు. అట్రాసిటీ కేసులను పరిష్కరిస్తామని, ప్రభుత్వం ఎస్సి కార్పొరేషన్ ద్వారా నిధులు మంజూరు చేసిందని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎస్సి, ఎస్టీ, బీసీ గురుకులలో ప్రత్యేక నిఘా పెట్టి ఎక్కడ తప్పులు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.జిల్లాకు మంజూరైన 03 యాంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల పనులు పురోగతిలో ఉన్నాయని, వారం వారం పనుల పురోగతిపై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి,జిల్లా సంక్షేమ అధికారులు దయానందరాణి, శంకర్, నరసింహారావు నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు, జీడి బిక్షం, ఈద ప్రవీణ్, వల్దాసు లక్ష్మీ శ్రీనివాస్, పడిదల సైదులు, ఇందు శ్రీ అనిల్ ములకలపల్లి రాములు, నెమ్మది వెంకటేశ్వర్లు, దున్న శ్యామ్, వల్లపట్ల దయానంద్, కోట గోపి, బొజ్జ సైదులు,చింత బాబు పాల్గొన్నారు.







## ప్రభుత్వ ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా రేపు రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు

రేపు రాష్ట్రవ్యాప్తంగా 12,760 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు
గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రణాళిక రూపకల్పనకు నిర్ణయం
ప్రతి గ్రామసభలో విధిగా ఫిర్యాదు బాక్సులు ఏర్పాటుకు ఆదేశాలు
రాష్ట్రవ్యాప్తంగా ఒకే తరహాలో గ్రామ సభలు నిర్వహణకు ఏర్పాట్లు




RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట



# బ్యాడ్‌లక్ ప్లేయర్స్ కు ఈ సీజన్ లో కలిసొచ్చేనా!?

ప్రపంచంలోనే అత్యంత సంపన్న క్రికెట్ లీగ్ ఐపీఎల్‌లో ఎందరో ఆటగాళ్లు రికార్డుల మీద రికార్డులు సృష్టిస్తున్నారు. కానీ, వ్యక్తిగతంగా ఎంతో మంది దిగ్గజాలు పరుగుల వరద పారించినా, ఇప్పటికీ ఒక్కసారి కూడా ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడలేకపోయారు. కోట్లాది రూపాయల పారితోషికం తీసుకుంటున్నప్పటికీ, విజేతగా నిలవలేకపోయిన ఆ 'దురదృష్టవంతులైన' ఆటగాళ్ల గా మిగిలారు. ఐపీఎల్ చరిత్రలో ఏబీ డివిలియర్స్ ఓ సంచలనం. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఆయన అద్భుతమైన ప్రదర్శనలు చేశాడు. తన కెరీర్‌లో 5,162 పరుగులు సాధించిన ఈ దక్షిణాఫ్రికా దిగ్గజం, జట్టును ఫైనల్‌కు, ప్లేఆఫ్స్‌కు చేర్చడంలో కీలక పాత్ర పోషించాడు. కానీ, తన సుదీర్ఘ కెరీర్‌లో ఒక్కసారి కూడా ట్రోఫీని ఎత్తలేకపోయాడు. అదేవిధంగా 'యూనివర్స్ బాస్' క్రిస్ గేల్ సైతం 142 మ్యాచ్‌ల్లో 4,965 పరుగులు చేసినా, 175 పరుగుల భారీ ఇన్నింగ్స్ ఆడినా టైటిల్ సాధించలేకపోయాడు. 2026 సీజన్ విషయానికి వస్తే, కొందరు ఆటగాళ్ల జీతాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ముఖ్యంగా లక్నో సూపర్ జెయింట్స్ సారథి రిషబ్ పంత్ 27 కోట్ల రూపాయల రికార్డు స్థాయి జీతంతో ఐపీఎల్‌లో అత్యధిక పారితోషికం పొందుతున్న ఆటగాడిగా నిలిచాడు. 2020లో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున ఫైనల్ చేరినా, ముంబై చేతిలో ఓటమి పాలయ్యాడు. ఇప్పటివరకు 125 మ్యాచ్‌ల్లో 3,553 పరుగులు చేసిన పంత్, ఈసారి లక్నో తరఫున తన కల నెరవేర్చుకోవాలని చూస్తున్నాడు.కె.ఎల్. రాహుల్ ఐపీఎల్‌లో అత్యంత నిలకడైన ఆటగాడు. ఏడు సీజన్లలో 500కు పైగా పరుగులు సాధించి, మొత్తం 5,222 పరుగులు చేసినా ఆయనకు లీగ్ టైటిల్ దక్కలేదు. పంజాబ్, లక్నో జట్లకు నాయకత్వం వహించినా ఫలితం దక్కలేదు. మరోవైపు సంజూ శాంసన్ పరిస్థితి కూడా ఇలాగే ఉంది. 4,704 పరుగులు చేసిన సంజూ, రాజస్థాన్ రాయల్స్ నుంచి 18 కోట్ల రూపాయలకు చెన్నై సూపర్ కింగ్స్‌కు మారాడు. ఈ ఇద్దరు ఆటగాళ్ల ఉమ్మడి పారితోషికం 45 కోట్ల రూపాయలు కావడం గమనార్హం.

# రోహిత్ శర్మను చూసి ఆశ్చర్యపోయిన నీతా అంబానీ



ముంబై ఇండియన్స్ శిక్షణ శిబిరంలో ఆటగాళ్లు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ క్రమంలో జట్టు యజమాని నీతా అంబానీ ప్రాక్టీస్ సెషన్‌ను పరిశీలించడానికి వచ్చారు. అక్కడ రోహిత్ శర్మను చూడగానే ఆమె ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. రోహిత్ గతంతో పోలిస్తే చాలా బరువు తగ్గడమే కాకుండా, ఎంతో చురుగ్గా కనిపిస్తున్నారు. ఆయనను చూడగానే నీతా అంబానీ స్పందిస్తూ.. "మై గాడ్ రోహిత్! నేను నిన్ను గుర్తుపట్టలేకపోయాను. నువ్వు అచ్చం ఒక కుర్రాడిలా కనిపిస్తున్నావు" అంటూ ప్రశంసల వర్షం కురిపించారు. ఈ సరదా సంభాషణకు సంబంధించిన వీడియోను ముంబై ఇండియన్స్ తన అధికారిక సామాజిక మాధ్యమ ఖాతాల్లో పంచుకుంది. ఈ వీడియో పోస్ట్ చేసిన కొద్ది నిమిషాల్లోనే లక్షలాది వ్యూస్ సాధించింది. రోహిత్ శర్మ తన ఫిట్‌నెస్‌పై పెట్టిన శ్రద్ధను చూసి నెటిజన్లు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. 2026 సీజన్ కోసం రోహిత్ మానసికంగానే కాకుండా శారీరకంగా కూడా ఎంతో సిద్ధంగా ఉన్నారని ఈ వీడియో స్పష్టం చేస్తోంది.ముంబై ఇండియన్స్ తన తొలి మ్యాచ్‌ను మార్చి 29న కోల్‌కతా నైట్ రైడర్స్‌తో ఆడనుంది. సొంత మైదానమైన వాంఖడే స్టేడియంలో జరగనున్న ఈ పోరులో రోహిత్ శర్మ కొత్త అవతారంలో బరిలోకి దిగనున్నాడు. గత సీజన్లలో ఫిట్‌నెస్‌పై వచ్చిన విమర్శలకు సమాధానం చెబుతూ, ఈసారి భారీ ఇన్నింగ్స్‌లు ఆడాలని రోహిత్ కృతనిశ్చయంతో ఉన్నాడు. హార్దిక్ పాండ్యా సారథ్యంలో రోహిత్ ఓపెనర్‌గా జట్టుకు ఎలాంటి ఆరంభాన్ని ఇస్తారోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ముంబై జట్టు ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలవడంలో రోహిత్ పాత్ర ఎంతో కీలకం. ఇప్పుడు సారథ్య బాధ్యతలు లేకపోయినా, ఒక సీనియర్ ఆటగాడిగా జట్టును నడిపించే బాధ్యత ఆయనపై ఉంది. నీతా అంబానీ అన్నట్లుగా, రోహిత్ మళ్ళీ తన కెరీర్ ఆరంభ రోజుల్లో ఉన్నంత ఫిట్‌గా కనిపిస్తుండటం జట్టుకు సానుకూల అంశం. ఈ కొత్త ఉత్సాహంతో హిట్ మ్యాన్ మైదానంలో సిక్సర్ల వర్షం కురిపిస్తారని ముంబై పల్టాన్ ఆశిస్తోంది.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA




# రూ.1,365 కోట్లు సాధించిన 'ధురంధర్ 2'..

రణ్‌వీర్ సింగ్ హీరోగా తెరకెక్కిన దురంధర-2 చిత్రం తొలిరోజు నుంచే వసూళ్ల సునామీ సృష్టిస్తోంది. ఇప్పటివరకూ ప్రపంచవ్యాప్తంగా రూ.1,365 కోట్లు తన ఖాతాలో వేసుకుంది. దీంతో మొదటిభాగం ఆల్‌టైమ్ కలెక్షన్ల రూ.1,307 కోట్లును ఈ సీక్వెల్ కేవలం 11 రోజుల్లోనే దాటేసింది. ఇకపోతే ఉలవురు ప్రముఖులు ఈ చిత్రాన్ని ప్రశంసిస్తూనే ఉన్నారు. తాజాగా దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి సోషల్ మీడియా వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదిత్య ధర్ తెరకెక్కించిన తాజా చిత్రం 'ధురంధర్ 2' బాక్సాఫీస్ వద్ద సృష్టిస్తోన్న ప్రభంజనంపై స్పందిస్తూ.. చిత్ర పరిశ్రమలోని ప్రముఖుల మౌనాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ సినిమా సాధించిన విజయం ఒక 'అణుబాంబు' లాంటిదని ఆయన అన్నారు. ఆదిత్య ధర్ చిత్ర పరిశ్రమ కింద ఒక అణుబాంబును పేల్చారు. కానీ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. మిగిలిన చిత్ర పరిశ్రమ అంతా మౌనం పాటిస్తోంది.



# సల్మాన్‌తో వంశీ పైడిపల్లి మూవీ

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్‌తోవంశీ పైడిపల్లి సినిమా చేయనున్నట్లు ఎప్పటినుంచో వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన వెలువడింది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై ఇది రానున్నట్లు తెలుపుతూ ఓ ఫొటో షేర్ చేసింది. ఏప్రిల్ నుంచి దీని షూటింగ్ ప్రారంభం కానున్నట్లు వెల్లడించింది. ఇందులో హీరోయిన్‌గా నయనతారను ఎంపిక చేసినట్లు కూడా ఇటీవల వార్తలు వచ్చాయి. బాలీవుడ్ సీనియర్ నటుడు అనిల్‌కపూర్ ఓ కీలక పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. త్వరలోనే నటీనటుల వివరాలు పంచుకోనున్నారు. 2027లో దీన్ని విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సల్మాన్ ఖాన్ 'మాతృభూమి'లో నటిస్తున్నారు. దీనితోపాటే వంశీ సినిమాను కూడా మొదలు పెట్టనున్నట్లు తెలుస్తోంది. భారీస్థాయిలో దీన్ని తెరకెక్కించనున్నారు. నిజానికి సల్మాన్‌కు మంచి హిట్ పడి చాలాకాలం అయింది. మరోవైపు వంశీ కూడా చివరిగా విజయ్ హీరోగా 'వారసుడు' రూపొందించారు. అది అనుకున్న స్థాయిలో అంచనాలను అందుకోలేకపోయింది. అప్పటినుంచి సల్మాన్ ప్రాజెక్ట్ పైనే వర్క్ చేశారు. దీంతో ఈ ప్రాజెక్ట్ ఇద్దరికీ కీలకంగా మారింది.



# ఓటిటిలోకి సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని

శివాజీ, లయ, రోహన్ నటించిన తాజా చిత్రం సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని. మార్చిలో థియేటర్‌లో విడుదలై నవ్వులు పంచిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ఏప్రిల్ 3 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. సుధీర్ శ్రీరామ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అలీ, ధనరాజ్, ఇమ్మాన్యుయేల్ నవ్వులు పూయించారు. శ్రీరామ్ (శివాజీ) నిజాయతీపరుడైన పంచాయతీ కార్యదర్శి. కొత్తకోట సమీపంలోని హార్స్‌లీహిల్స్‌లో భార్య ఉత్తర (లయ), కొడుకు బిట్టు అలియాస్ నితిన్ (రోహన్)తో కలిసి జీవిస్తుంటాడు. ఓ దీపావళి రోజున వాళ్ల ఇంటికి ఆ ఊరి ఎస్సై విక్రమ్ వాసుదేవ్ (ప్రిన్స్) వస్తాడు. అతనికి ఆడవాళ్ల పిచ్చి. అప్పటికే శ్రీరామ్‌తో ఓసారి గొడవ జరుగుతుంది. దీంతో అతనిపై పగ పెంచుకున్న విక్రమ్.. ఇంట్లో తను లేదని తెలిసి ఉత్తరపై అఘాయిత్యానికి ప్రయత్నిసాడు. కట్ చేస్తే.. అనూహ్యంగా శ్రీరామ్ కొడుకు చేతిలో ఆ ఎస్సై హత్యకు గురవుతాడు. మరి ఆ తర్వాత ఏమైంది? ఆ హత్య కేసు నుంచి తన కుటుంబాన్ని కాపాడుకునేందుకు శ్రీరామ్ ఏం చేశాడు? రూ.కోటి డబ్బుతో ఉన్న తన గిఫ్ట్ బ్యాగ్ ఎత్తుకెళ్లారంటూ స్థానిక ఎమ్మెల్యే తిమ్మప్ప (శరత్ లోహితాశ్వ) గ్యాంగ్ శ్రీరామ్ వెంట పడటానికి కారణమేంటి? కథ.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434